_విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.13.10.2018.**

# ఈవ్‌టీజింగ్ చేస్తు పట్టుబడిన 43 మంది ఈవ్‌టీజర్స్‌కు మహిళా రక్షక్ కేంద్రంలో కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు, మహిళలకు భద్రత మరియు రక్షణ కలిగించేందుకు "మహిళా మిత్ర" ద్వారా శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ విజయవాడ నగర పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా నగరంలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను మహిళా రక్షక్ బృందాలు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

విజయవాడ ది.13.10.2018న 43 మంది ఈవ్‌టీజర్స్‌కు మహిళా పోలీస్‌స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. విజయవాడ నగరంలోని వివిధ కాలేజీలు, స్కూళ్ళ దగ్గర అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ పాల్పడిన వారిని మహిళా రక్షక్ సిబ్బంది పట్టుకొని కౌన్సిలింగ్ చేసి, వారికి చట్టాల గురించి వివరించి, మరలా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి అని మహిళ పోలీస్‌స్టేషన్ ఏ.సి.పి శ్రీ వి.వి.నాయుడు గారు వారికి చెప్పడం జరిగింది. అలాగే విజయవాడ నగరంలోని చుట్టుప్రక్కల ప్రాంతాలైన నున్న, రామవరప్పాడురింగ్ ఫ్లైఓవర్, కొండపల్లి కిల్లా, ముస్తాబాద్, కృష్ణలంక ఘాట్స్ పరిధిలో తిరుగుతున్న యువకులు మరియు మైనర్ బాలికలను మహిళా రక్షక్ సిబ్బంది అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. మరలా రెండవ సారి పట్టుబడితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందిన మహిళా ఏసిపి గారు వారిని హెచ్చరించడం జరిగింది. అదే విధంగా యువత లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ప్రతి ఒక్కరు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగు ఉండాలని లేనిచో మోటారు వాహనాల చట్టం క్రింద శిక్షించడం జరుగుతుందని యువతకు మోటారు వాహన చట్టాల గురించి వివారించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు మరియు మహిళా మిత్ర సభ్యులు, మహిళా రక్షక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --